Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 173 | Wednesday : 18.06.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :173 | బుధవారం 18 జూన్ 2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి సెల్ : 9440815774



- ప్రధానంగా ప్రజలను కలుసుకోవడం ప్రజల సంతృప్తిని లెక్క వేసుకోవడం వారికి అనుకూలంగా మళ్లీ కార్యక్రమాలు నిర్వహించడం అనేది రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం.
- కూటమి పార్టీలుగా విజయం దక్కించుకున్న వాటిలో బీజేపీ కీలకమైంది.
- కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఏర్పడడానికి రాష్ట్రంలో ఏర్పడిన చంద్రబాబు ప్రభుత్వం అత్యంత ముఖ్యమైనది



## ఏడాది సంబురాల్లో
# కనిపించని కమలం

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విజయవాడ**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయింది. ఈ ఏడాది కాలంలో జరిగిన పాలనపై రాష్ట్ర ప్రభుత్వం సంబరాలకు సిద్ధమైంది. ప్రధానంగా ప్రజలను కలుసుకోవడం ప్రజల సంతృప్తిని లెక్క వేసుకోవడం వారికి అనుకూలంగా మళ్లీ కార్యక్రమాలు నిర్వహించడం అనేది రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం. అయితే కూటమి పార్టీలుగా విజయం దక్కించుకున్న వాటిలో బీజేపీ కీలకమైంది. కేంద్రంలో ఈరోజు మోడీ ప్రభుత్వం ఏర్పడడానికి రాష్ట్రంలో ఏర్పడిన చంద్రబాబు ప్రభుత్వం అత్యంత ముఖ్యమైనది. ఇది అందరికీ తెలిసిందే.ఇలాంటి సమయంలో కేంద్రంలో కూటమి ప్రభుత్వాన్ని బలపరుస్తున్న చంద్రబాబుకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని బలపరచాలన్నటువంటి ఆలోచన బిజెపికి రాకపోవడం చాలా శోచనీయం. ఎందుకంటే రాష్ట్రంలో ప్రభుత్వం ఏడాదిపాలనపై కార్యక్రమాలను నిర్వహిస్తున్నా.. బిజెపి నాయకులు ఎక్కడా కనిపించడం లేదు. ముఖ్యంగా తల్లికి వందనం వంటి పథకాన్ని అమలు చేసినప్పుడు కూడా దీనిపై - మిగతా3లో




### నా రాజీనామా కోరే నైతిక హక్కు మీకు లేదు

- బీజేపీపై కర్ణాటక సీఎం ఫైర్
- మహాకుంభమేళా తొక్కిసలాటలో 30 మంది మరణించారని, అందుకు బాధ్యత వహిస్తూ అక్కడి సీఎం రాజీనామా చేశారా..?
- అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో 241 మంది ప్రాణాలు కోల్పోయారని అందుకు బాధ్యత వహిస్తూ ఎవరు రాజీనామా చేశారు

## జాతీయ స్థాయికి మించి
# ఏపీ తలసరి ఆదాయం

- 2024-25కు జాతీయ స్థాయిలో సరాసరి తలసరి ఆదాయం 8.7 శాతం
- ఏపీ ఆదాయం 11.89 శాతం నమోదు
- తలసరి ఆదాయం, జీఎస్డీపీ, రాష్ట్ర ఆదాయాలు ఎలా పెరుగుతాయనే అంశంపై అధికారులు అంచనాలు రూపొందించాలి
- రాష్ట్రం స్వయం సమృద్ధి సాధించాలంటే ఏం చేయాలనే అంశంపై డేటా అనలిటిక్స్ చేయాలి
- సేవల రంగం అభివృద్ధి జరిగేలా దృష్టి పెడితే ఆర్థిక సుస్థిరతను సాధించగలం



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ప్రణాళిక శాఖపై రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏపీ సీఎస్ విజయానంద్, సంబంధిత అధికారులు హాజరయ్యారు. ఏపీ ఎకానమీ, గ్రోత్ డ్రైవర్స్, జీఎస్డీపీ ప్రొజెక్షన్స్, కీ పెర్ఫామెన్స్ ఇండికేటర్లపై సమీక్షించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో జాతీయ స్థాయికి మించి ఏపీ తలసరి ఆదాయం పెరిగిందని అధికారులు వెల్లడించారు. 2024-25కు జాతీయ స్థాయిలో సరాసరి తలసరి ఆదాయం 8.7 శాతంగా ఉంటే.. ఏపీ ఆదాయం 11.89 శాతం నమోదు చేసిందని అధికారులు సీఎం చంద్రబాబుకి వివరించారు. తలసరి ఆదాయం, జీఎస్డీపీ, రాష్ట్ర ఆదాయాలు ఎలా పెరుగుతాయనే అంశంపై అధికారులు అంచనాలు రూపొందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రం - మిగతా3లో



### భాషల ఆధారంగా దేశాన్ని విభజించలేం

- భారత్ ఆకాంక్షలతో కూడుకున్న దేశం
- భాషల ఆధారంగా విభజన జరగడం సరికాదు
- ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్
- దేశ భవిష్యత్తులను దృష్టిలో పెట్టుకుని, భాషా వివాదం నుంచి బయటపడాలి

### బనకచర్ల వ్యవహారం.. నేడు ఎంపీలతో సమావేశం

- నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- లింక్‌ప్రాజెక్టు విషయంలో తదుపరి అనుసరించాల్సిన కార్యాచరణ కోసం తెలంగాణ ఎంపీలతో రాష్ట్ర ప్రభుత్వం సమావేశం ఏర్పాటు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టు విషయంలో తదుపరి అనుసరించాల్సిన కార్యాచరణ కోసం తెలంగాణ ఎంపీలతో రాష్ట్ర ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేసింది. బుధవారం సాయంత్రం 4 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి - మిగతా3లో






### ఇరాన్ బ్యాంకింగ్ వ్యవస్థపైనా ఇజ్రాయెల్ దెబ్బ!

- ఇరాన్ అణు స్థావరాలపై క్షిపణుల వర్షం
- ఆ దేశంలోని బ్యాంకింగ్ వ్యవస్థను కూడా దెబ్బ తీసేందుకు ప్రయత్నిస్తోంది
- ఇరాన్‌లో అతిపెద్ద బ్యాంక్ సెఫా బ్యాంక్‌పై ఇజ్రాయెల్ హ్యాకర్లు సైబర్ దాడికి పాల్పడినట్లు అక్కడి మీడియా వెబ్‌సైట్లలో కథనాలు

### ఇరాన్ అణుకార్యక్రమం.. 'నిజమైన ముగింపే' కావాలి

- కాల్పుల విరమణ కాదు.. ట్రంప్ రియల్ ఎండ్ వ్యాఖ్యలు
- "ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి కృషి చేస్తానని నేను చెప్పలేదు.
- దీనికి కచ్చితంగా ఓ నిజమైన ముగింపు ఉండాలి
- ఇరాన్ పూర్తిగా విరమించుకునేలా ఉండాలి"



# త్వరలో రూ.1,800కోట్లతో ఉపాధి హామీ పనులు



- పంచాయతీరాజ్, గ్రామాణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క
- ఈ సారి అంగన్వాడీ, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలకు అధిక ప్రాధాన్యం
- ఈ ఏడాది మండలానికి రెండు చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 1440 పంచాయతీ కార్యాలయాలు, మరో 1400 అంగన్వాడీ భవనాలు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

తెలంగాణ వ్యాప్తంగా త్వరలో ఉపాధి హామీ పనులు ప్రారంభిస్తున్నట్లు పంచాయతీరాజ్, గ్రామాణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఉపాధి హామీ కింద రూ. 1,800కోట్ల పనులు మంజూరు చేశామని, ఈ సారి అంగన్వాడీ, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. తన శాఖలో అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు, ఇతర పెండింగ్ అంశాలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది మండలానికి రెండు చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 1440 పంచాయతీ కార్యాలయాలు, మరో 1400 అంగన్వాడీ భవనాలు నిర్మించనున్నట్లు వెల్లడించారు. నెలవారీగా లక్ష్యాలను నిర్దేశించుకొని పనులు చేయాలని మంత్రి సీతక్క అధికారులకు సూచించారు. ఎంపీడీవోల బదిలీలు, వాహనాల అలవెన్స్‌లకు సంబంధించిన ఫైళ్లకు రెండ్రోజుల్లో క్లియరెన్స్ వస్తుందన్నారు. కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో విధానాన్ని అధ్యయనం చేసేందుకు అధికారుల్ని పంపించనున్నట్లు తెలిపారు. భవనాల నిర్మాణాల కోసం 15 రోజుల్లో టెండర్లు వేసేలా - మిగతా3లో

# పానగల్ గంగమ్మకు సారె సమర్పణ





**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్17:** శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి దేవస్థానం తరపునపానగల్‌లో వెలిసిఉన్న గంగమ్మతల్లికి దేవ స్థానంతరపున సారేను శాస్త్ర యుక్తంగా సమర్పించారు. గంగమ్మతల్లి ఆశీస్సులు లభించి అందరూ సుఖశాంతులతో ఉండాలని శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్‌రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ కోరారు. దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుంచి మేళతాళాలతో ఊరేగింపుగా పానగల్ గంగమ్మకు సారే సమర్పించారు. శ్రీకాళహస్తి దేవస్థానం నుంచి పానగల్ గంగమ్మకు సారే సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ పానగల్ గంగమ్మకు జాతర సందర్భంగా ఇక్కడ నివసించే ప్రజలందరికీ అందరికీ కూడా జాతరశు భాకాంక్షలు తెలియజేస్తున్నాను. ప్రతి ఒక్కరికి తల్లి జ్ఞానప్రసూనాంబికాదేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిఅమ్మ వార్ల చల్లని దీవెన ఎల్లవేళలా ఉండాలని కోరు కుంటున్నానుఅని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొజ్జల బృందమ్మ, మాజీ మార్కెటింగ్ చైర్మన్ చెంచయ్యనాయుడు, పట్టణ టిడిపి అధ్యక్షులు విజయ్‌కుమార్, తిరుపతి పార్లమెంటు కోశాధికారి కంఠ రమేష్, సత్రవాడ ప్రవీణ్, 30 వార్డు ఇన్చార్జి దేవి మోహన్, 28వ వార్డు ఇంచార్జ్ భాస్కర్ గౌడ్, యువత అధ్యక్షులు హేమంత్ కుమార్, 33వ ఇంచార్జ్ ఆర్ముగం, 32వ ఇంచార్జ్ పోలూరు శ్రీనివాస్‌రెడ్డి, జయకృష్ణ, చంద్రమ్మ, వంకాయల సిద్దులయ్య, గంగలపూడి హరి, ఖాదర్ బాషా, ప్రవీణ్, లక్ష్మీనారాయణ, బత్తిరెడ్డి, దేవస్థానం సిబ్బంది, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**జిల్లా కలెక్టరును కలిసి సన్మానించిన**

# తేజో భారత్ వ్యవస్థాపకరాలు కోలా విశాలాక్షీ



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, జూన్ 17:** శ్రీకాళహస్తి తేజోభారత్ వ్యవస్థాపకరాలు కోలా విశాలాక్షీ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద మహిళలు, బాలికలకు ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థినులకు శుభ్రతమైన మంచి ఆరోగ్యం కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి వారికి అవగాహనకల్పించడమే కాకుండా అందుకు అనుగుణంగా కావలసిన మెటీరియలను విస్తృతంగా అందరికీఇవ్వడం జరుగు తుందని కలెక్టరు విన్నవించుకోవడం జరిగింది. గత సంవత్సరం 2023-2024 సంవత్సరంలో తేజోభారత్ సంస్థ గ్రామీణ ప్రాంతాలలో 12 నుండి 45 సంవత్సరాల వయస్సు గల మహిళలు,బాలికలకు అవగాహన కలిగించే 5,200 పుస్తకాలు, శానిటరీ నాప్కిన్ కిట్లను భారీగా పంపిణీ చేయడం జరిగినది. వారికి మంచి విద్యతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత సమాజ గౌరవాన్ని పెంచే విధంగా తేజోభారత్ సంస్థ ప్రోత్సహిస్తుందని కోలా విశాలాక్షీ తెలిపారు. అందుకు అనుగుణంగా ఈ సంవత్సరం కూడా మేము మా సంస్థ యొక్క కార్యక్రమాలను ఎక్కువ స్థాయిలో పెంచుతున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మద్దతుతో తేజోభారత్ సంస్థ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి, తిరుపతి గ్రామీణ ప్రాంతాలలో 10,000 మంది కౌమార బాలికలు, మహిళలను చేరుకోవడానికి తేజోభారత్ సంస్థ సిద్ధంగా ఉందన్నారు. తేజోభారత్ ఆధ్వర్యంలో గ్రామీణ మహిళలకు ఆరోగ్యకరమైన, మరింత సమాచారం, సాధికారత కలిగిన భవిష్యత్తును నిర్మించడానికి మేము కట్టుబడి ఉన్నామని కలెక్టరు తెలియజేశారు. తదుపరి కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టరు శ్రీకాళహస్తి కళంకారీ పట్టు వస్త్రంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోలా ఆనంద్, కోలా విశాలాక్షీ, కోలా హితేజ్, కోలా వేదాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కలకడ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలి



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 17:** అన్నమయ్యజిల్లా పీలేరువిద్యార్థులకు పురుగులు పట్టిన బియ్యాన్ని వాడుతూ విద్యార్థులకు భోజనం అందిస్తున్న కలకడ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి అని ఎన్.ఎస్.యూ.ఐ, టి. ఎన్.ఎస్.ఎఫ్, డి.బి.ఎస్.ఎఫ్, ఎస్.ఎఫ్.ఐ నాయకులు కలకడ ఎమ్మార్వోకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల. అమృత్ తేజ,ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షులు సాయి సంపత్ కుమార్, టి.ఎన్.ఎస్.ఎఫ్ రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి చంద్రబాబు నాయుడు, డి.బి. ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బద్దె భాను ప్రకాష్,ఎస్.ఎఫ్.ఐ నాయకులు మాట్లాడు తూ కలకడ మోడల్ స్కూల్ లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వంనాణ్యమైన బియ్యాన్ని మధ్యాహ్నభోజన పథకం కోసం సరఫరా చేయుచున్నా,ఆ బియ్యాన్ని వాడకుండా పాతది, పురుగులు పట్టిన బియ్యాన్ని వాడుతూ విద్యార్థులకు భోజ నం అందిస్తున్నారు అని తెలిపారు. ఇది విద్యార్థుల ఆరోగ్యానికి తీవ్రమైన ప్రమాదం కలిగించే అంశం అని అన్నారు. అదే విధంగా, ప్రభుత్వం విద్యార్థుల పోషకాహార అవసరాలకోసం వారానికి కోడిగుడ్లు, చిక్కీల ఇవ్వాలని సూచించినా, అవి విద్యార్థులకు సకాలంలో ఇవ్వకుండా నిల్వచేసి చెడిపోవడం వల్ల చెత్తకుప్పలలో పారేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అదే కాకుండా నేడు పాఠశాల ఆవరణంలో పురుగులు పట్టిన బియ్యాన్ని తిరిగి ఇవ్వకుండా కాంపౌండ్ ఆవరణంలో గుర్తించడం జరిగింది అని అన్నారు. ఇలాంటి నిర్లక్ష్యపు వ్యవహారాలను ప్రశ్నిస్తూ, విద్యార్థుల ఆరోగ్యం, హక్కులను కాపాడే ఉద్దేశ్యంతో మేము విద్యాశాఖ ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అదే విధంగా స్థానిక కలకడ ఎమ్మార్వో మహేశ్వ రిబాయ్‌కి వినతిపత్రాన్ని సమర్పించడం జరిగింది తెలిపారు.కలకడ మోడల్ స్కూల్‌లో జరిగే మధ్యాహ్న భోజన నిర్వహణ పై విచారణ జరిపి,సరఫరా అయిన కోడి గుడ్లు, చిక్కీలు సకాలంలో విద్యార్థులకు అందుతున్నాయో లేదో పరిశీలించి, బాధ్యులపై తగినచర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించబడేలా పర్యవేక్షణ చర్యలు చేపట్టాలని మేము కోరుకున్నారు. దీనిపై అధికారులు స్పందించకుంటే జిల్లా కలెక్టర్ దృష్టి కూడా తీసు కుపోతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు కార్తీక్,యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లుల కష్టాలు తీర్చేవాడు చంద్రన్న



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 17:** శ్రీకాళహస్తి చాలీచాలని ఆదాయంతో కుటుంబ పోషణ కోసం కష్టాలు పడుతూ, తమ పిల్లల చదువులు కోసం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న తల్లుల కష్టాలు తీర్చే వాడు మన చంద్రన్న అని తెలుగుదేశంపార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్‌రావు కొనియాడారు. గత ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన తల్లికి వందనం హామీని నెరవేరుస్తూ ఈ నెల పన్నెండవ తేదీన డబ్బులు పిల్లల తల్లుల ఖాతాలోకి జమ చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని, కృతజ్ఞతగా స్థానిక 18వార్డు, పూసల వీధిలో గల లబ్దిదారుల ఇంటివద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంతోషం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో మహిళలే మహారాణులు అని, రాష్ట్రంలో ఉన్న తల్లుల ఖాతాల్లో, తల్లికి వందనం పథకం కింద ఒకే రోజు రూ.10 వేల కోట్లు జమచేసి ఎన్డీయే కూటమి ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని కొనియాడారు. తల్లికి వందనం పిల్లలచదువులకు ఇంధనంగా ఉపయోగపడటంతో తల్లిదండ్రులు సంతో షంగా ఉన్నారని, నలుగురు పిల్లలు ఉన్న షేక్ ఆశ అనే తల్లి ఖాతాలో ఒక్కో పిల్లవా డికి 13,000చొప్పున తన నలుగురు పిల్ల లకు సంబంధించిన 52,000 జమ అయ్యింది అని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తమ పిల్లల విద్యాభ్యాసం కొరకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న తమ లాంటి పేద, మధ్యతరగతి కుటుంబాల వారికి అండగా నిలిచి,తమ కుటుంబంలో చదువుకుంటున్న ప్రతీ పిల్లవాడికి పద మూడు వేల రూపాయలు తల్లికి వందనం పేరుతో తమకు అందించిన చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ, రాష్ట్రంలో గల తల్లుల ఆశీస్సులు ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి చిరస్థాయిగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, వన్నియకుల క్షత్రియ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, శ్రీకాళ హస్తి పురపాలక సంఘం 18వవార్డు మాజీ కౌన్సిలర్లు డా.నివేదిత మోరె, షేక్ మహబూబ్ భాషా,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముని రాజా యాదవ్, వజ్రం కిషోర్, సయ్యద్ చాంద్ భాషా, కోట చంద్రశేఖర్, బీమాల భాస్కర్, మణి, మురళీ నాయుడు, మహ్మద్ రఫీ, నూర్ మొహమ్మద్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బడి పిల్లలకు నాణ్యమైన బట్టలు, షూస్, పుస్తకాలు, బ్యాగు పంపిణీ కార్యక్రమం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్17:** శ్రీకాళహస్తిపట్టణంలోని సంత మైదానం సమీపమునగల పాఠశాలలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పిల్లలకునాణ్యమైన బట్టలు షూస్,పుస్తకాలు,బ్యాగు ఎమ్మెల్యేబొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఆదేశాలమేరకు రాష్ట్ర బిజెపి కార్యదర్శికోలా ఆనంద, శ్రీకాళహస్తి పట్టణ టిడిపిఅధ్యక్షులు విజయకుమార్, ఎంఈఓ బాబయ్య చేతులుమీదుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యాసామాగ్రిని పిల్లలకు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్రమైనారిటీ నాయకులు షాకీ ర్యాలీ, మాజీ టౌన్ బ్యాంకు డైరెక్టర్ ఖాదర్ భాషా,అస్మత్,గుత్తా విజయ్ నాయుడు పాల్గొనడం జరిగినది.

**గంగాధర్ నెల్లూరు నియోజకవర్గాన్ని పరిశ్రమల హబ్‌గా ఏర్పాటుకు కృషి**

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్

**ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 17:**



చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో పరిశ్రమల హబ్ కు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కృషి చేస్తున్నారు మంగళవారం చెన్నై పాలీహౌస్ పరిశ్రమ చైర్మన్ షబ్బీర్‌తో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కలవడం జరిగింది గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో పాలీహౌస్ పరిశ్రమ ఏర్పాటుకు చర్చలు చర్చించారు.త్వరలో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గానికి పాలిహౌస్ పరిశ్రమ పెట్టడానికి పాలీహౌస్ కంపెనీ చైర్మన్ షబ్బీర్ హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తనయుడు డాక్టర్ రాహుల్ పాల్గొన్నారు.

**కుప్పం ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్**

# సునీల్ రాజ్‌జన్మదిన వేడుకలు



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 17:** కుప్పం ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్ సునీల్ రాజ్ జన్మదిన వేడు కలను సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఆనందోత్సాహాల మధ్య జరిగిన జన్మదిన వేడుకల్లో సునీల్ దాక మాట్లాడుతూ కళాశాల అభ్యున్న తికి, అభివృద్ధికి నిరంతర కృషి చేస్తానని పేర్కొన్నారు. బిసిఎల్ విద్యాసంస్థలలో పనిచేస్తున్న సిబ్బందినిదేశించి ప్రసంగిస్తూ సామాజిక బాధ్యత,దయ రెండు కూడా సమాజంలో శాంతి,సామరస్యం, అభి వృద్ధికి దోహదపడతాయని వివరించారు. దయతో కూడిన ప్రవర్తనతో మనం ఇతరు ల జీవితాలను మెరుగుపరచవచ్చునని తెలిపారు.అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన 50మంది విద్యార్థులకునగదు పారితోషం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధాకర్ బాబు,వైస్ ప్రిన్సి పల్ భాస్కరన్,ఆర్ అండ్ బి డైరెక్టర్ డాక్టర్ ఎన్ కోదండరామయ్య, లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ మహేష్ నేషనల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ జగదీష్ బాబు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విభాగాల అధిపతులు, తదితరులు పాల్గొన్నారు.

## శిరీష కుటుంబాన్ని పరామర్శించిన ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పీఎస్ మునిరత్నం.

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 17:**



కుప్పంమండలం నారాయణ పురం ఘటనలో గాయాల పాలై ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న శిరీష కుటుంబాన్ని ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, నియోజక వర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు అనసూయ, తెలుగు మహిళలు పరామర్శించారు. శిరీష కుటుంబాన్ని అన్నిరకాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. బాధితురాలి పిల్లల భవిష్యత్తుకు టీడీపీ భాధ్యత తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

# సుపరిపాలన సీఎం చంద్రబాబుతోనే సాధ్యం

- మాది పనిచేసే ప్రభుత్వం..
- సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువచేస్తున్నాం..
- తల్లికి వందనం పథకాన్ని
- చిత్తశుద్ధితో అమలు చేశాం..
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 17:** సుపరిపాలన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఓ ప్రకటనలో కొనియాడారు. 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రజలకిచ్చిన హామీలకు కట్టుబడి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్నామని ఆయన తెలిపారు. గత వైకాపా ప్రభుత్వ అసమర్థత వల్ల రాష్ట్రం ఆర్థిక పరిస్థితి దివాలా తీసినా.., సి.యం.చంద్రబాబు అపార అనుభవం, పాలనా దక్షతతో తల్లికి వందనం పథకం అమలయ్యిందనీ, కూటమి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకుందని, ఫలితంగా సర్వత్రా విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు.అందుకనే మాది పనిచేసే ప్రభుత్వమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ఉద్ఘాటించారు. తల్లికి వందనం పథకం విజయవంతంగా అమలవుతున్న నేపథ్యంలో ఢిల్లీలో ఉన్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు. మంగళవారం ఓ ప్రకటనలో స్పందించారు .వేసవి సెలవులు ముగిసిన తక్షణం.., రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు చెప్పినట్టుగానే విద్యాసంవత్సరం ప్రారంభంలోనే ఓకుటుంబంలో ఎంత మంది పిల్లలు విద్యనభ్యసిస్తున్నారో.. వారందరికీ తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేసి.,జూన్ 12వ తేదీనే.. విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాల్లో జమ చేసి, పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేశారన్నారు. ప్రజలకు జవాబు దారిగా పనిచేస్తున్న మా ప్రభుత్వం పనితీరును, చూసి ఓర్వలేని వైకాపా నాయకులు పనికట్టుకొని పనిచేసే ప్రభుత్వం పై బురదజల్లడం సరికాదని హితవు పలికారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రం ప్రగతి వైపు పయనిస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి ,ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వారు పని చేయడం శుభపరిణామమన్నారు. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు అన్ని రకాలుగా సహాయసహకారాలు అందిస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో తాము కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులను రాబట్టి నవ్యాంధ్ర నిర్మాణానికి నిరంతరం కృషి చేస్తామన్నారుఎంపీ దగ్గుమళ్ళ.

## బాధిత శిరీషను పరామర్శించిన ఎన్ డి ఏ కూటమి నేతలు.

**తనకు న్యాయం చేయాలంటూ కన్నీటి పర్వతమైన శిరీష..**

**అండగా ఉంటాం అంటూ మనో ధైర్యాన్ని అందించిన**

**జనసేన పార్టీ కుప్పం ఇంచార్జ్ నరేష్,**

**భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తులసి నాథ్**

**దళిత నేత దేవరాజ్ మాదిగ**




**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 17:** నిన్నటి దినం సభ్యసమాజం తలదించు కునేలా కుప్పంమండలం మున్సిపాలిటీ పరిధిలోని నారాయణపురం గ్రామంలో తీసుకున్న అప్పుతీర్చలేదని చెట్టుకు కట్టేసి కొట్టిన ఘటన మీద ఎన్డీఏ కూటమి నేతలు జనసేన పార్టీ కుప్పం ఇంచార్జ్ నరేష్, భారతీయ జనతాపార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి తులసి నాథ్, దళిత ఉద్యమ నేత దేవరాజ్ మాదిగ కుప్పం 100 పడగల ఆసుపత్రిలోని బాధిత మహిళ శిరీషను పరామర్శించి జరిగిన సంఘటనగురించి అడిగి తెలుసుకున్నారు. అప్పుడే జిల్లా ఇన్చార్జి మంత్రి మండి పల్లి రాంప్రసాద్ ఫోన్ లైన్ లో రావడంతో జనసేన పార్టీ కుప్పం ఇంచార్జ్ నరేష్ మాట్లాడి ఫోనును ఆమెకు అందించడం జరిగింది.జరిగిన విషయాన్ని జిల్లా ఇన్చార్జి మంత్రి మండపల్లి రాంప్రసాద్ కి తెలియజేయడం ఆయన సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే నేరుగా వచ్చి కలిసి తగిన న్యాయం చేస్తానని భరోసా కల్పిం చారు. అనంతరం కూటమి నేతలతో బాధిత మహిళా శిరీష మాట్లాడుతూ పక్కా ప్రణాళికతో తన మీద దాడి చేయాలని పథకం రచించి దాడి చేశారని, తనకు ఆ గ్రామంలో ప్రాణహాని ఉందని అలాగే 10 రూపాయలు వడ్డీ తీసుకుని మా కుటుంబాన్ని చిన్నాభిన్నం చేశారని తన బిడ్డను తన ముందరే తీసి విసిరి రోడ్డు పక్కన పారేశారని తన తాళ్లతో కట్టేసి తీవ్రంగా కొట్టారని కన్నీళ్ళతో చెప్పడంతో అందరి మనసులు చలించాయి.మొత్తం మీద ఈ ఘటన జరగడం చాలా విచార కరమని ఎన్‌డిఏ నేతలు తీవ్రంగా ఖండి స్తూ బాధిత కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ బిజెపిపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి అండగాఉంటామనిజనసేన, భారతీయ జనతా పార్టీ వీరవనితలు, దళిత నేతలు బాల చంద్రబాబు, కోదండ మాదిగ తెలియజేసారు.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143



# ఇది హేయమైన చర్య.. కేటీఆర్ సిగ్గుతో తలదించుకో

**హైదరాబాద్ :** ఫోన్ ట్యాపింగ్ కేసులో సాక్షిగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ జూబ్లీహిల్స్ పోలీసుల ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం టీపీసీచీఫ్ మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వందలాది మంది నాయకుల ఫోన్లను చట్టానికి వ్యతిరేకంగా ట్యాప్ చేశారని మండిపడ్డారు. రాజకీయ నేతల ఫోన్లు ట్యాపింగ్ చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. ఆనాటి సీఎం, కేటీఆర్‌లు సిగ్గుతో తలవంచుకోవాలని వ్యాఖ్యలు చేశారు. ఏ రాజకీయ నేత, పార్టీ ఉండకూడదని.. తామే శాశ్వతంగా ఉండలనే చెడు ఆలోచనతో ఫోన్ ట్యాపింగ్‌కు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ మూమెంట్స్ అన్ని కూడా ట్రాక్ చేశారని మండిపడ్డారు. 2022 నుంచి కాంగ్రెస్ నాయకుల ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్నారు. 650 మంది కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందని తెలిపారు. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఓటమికి ఫోన్ ట్యాపింగే కారణమన్నారు. ఎలాంటి అధికార హోదా లేని వ్యక్తికి అధికారాన్ని కట్టబెట్టి తమ ఫోన్‌లను టాప్ చేయించారని ఆరోపించారు. నక్సలైట్ల సానుభూతిపరుల పేరుతో తమ ఫోన్లు టాప్ జరిగాయన్నారు. ఈనాడు కేటీఆర్ తాము నీతివంతులం, నిజాయితీపరులమని అంటున్నారని.. ఆయన సిగ్గుతో తలవంచుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ దుర్మార్గపు చర్య అని అన్నారు. తమ ఫోన్లను ట్యాప్ చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూశారని ఆరోపించారు. నిజాయితీ గల సిట్ అధికారులు ఈ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్నారన్నారు. భవిష్యత్‌లో మరే ప్రభుత్వం కూడా ఇలాంటి దుశ్చర్యకు పాల్పడకుండా ఉండాలంటే ఈ కేసులో



నిందితులకు శిక్ష పడాల్సిందే అని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఎవ్వరినీ ఉపేక్షించవద్దన్నారు. విచారణను సజావుగా జరిపి ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన వారికి శిక్ష పడేలా చూడాలని ప్రభుత్వానికి వినతి చేశారు. దేశ చరిత్రలో ఇంత మంది ఫోన్లు ట్యాప్ చేయడం ఇదే ప్రథమమన్నారు. హైకోర్టు, సుప్రీం కోర్టు ఈ కేసును తీవ్రంగా పరిగణించి నిందితులను శిక్షించాలని కోరారు. ఆనాటి నేతలు వారి అవసరాల కోసం రాజకీయ నాయకులు, జడ్జిలు, విలేకర్లలతో పాటు వారి హయాంలో పని చేసిన అధికారుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వారి అవసరాలకు అనుగుణంగా ఫోన్ ట్యాపింగ్‌ను వాడుకుందని ఆరోపించారు. 2023 ఎన్నికల్లో ఓడిపోతామని తెలిసి హార్డ్ డిస్క్‌లను ప్రభాకర్ రావు ధ్వంసం చేయించారన్నారు. ప్రభాకర్ రావు, అప్పటి చీఫ్ సెక్రటరీ కలిసి హార్డ్ డిస్క్‌లు ధ్వంసం చేశారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

# వెలుగులోకి సంచలన విషయాలు

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో మొత్తం వెయ్యి మంది నేతల ఫోన్టు ట్యాప్ చేసినట్లు ఈ విచారణలో గుర్తించారు. తెలంగాణలో 650 మంది తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతల ఫోన్లను ట్యాప్ చేసినట్లు కనుగోన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నేతలపై ప్రధానంగా ఫోకస్ చేసి.. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి పాల్పడినట్లు తెలుస్తోంది. అక్రమంలో పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఫోన్లను సైతం ట్యాప్ చేసినట్లు సిట్ విచారణలో వెలుగులోకి వచ్చింది. ఆమె ఎవరెవరితో మాట్లాడుతున్నారు. అందుకు సంబంధించిన ప్రతి అంశం నాటి ఏపీ సీఎం, ఆమె సోదరుడు వైఎస్ జగన్‌కు చేరవేసినట్లు సమాచారం.

మరోవైపు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాల్లో బాధితుల నుంచి సిట్ అధికారులు స్టేట్‌మెంట్ రికార్డు చేస్తున్నారు. అందులోభాగంగా టీపీపీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఈ రోజు ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సిట్ విచారణ అధికారుల ముందు హాజరయ్యారు. ఈ ట్యాపింగ్ వల్ల తాము ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నామో సిట్ అధికారులకు ఆయన వివరించారు.

ముచ్చటగా మూడోసారి అధికారాన్ని అందుకోవాలని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నించింది. ఆ క్రమంలో రాష్ట్రంలోని విపక్ష నేతలతోపాటు స్వపక్షంలోనే వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న నేతలు.. అలాగే పక్క రాష్ట్రంలో పలువురి నేతల దృష్టి సారించింది. అందులోభాగంగా వారి ఫోన్లను ట్యాప్ చేసింది. అయితే 2018 ఏడాది చివర్లో జరిగిన ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. బీఆర్ఎస్ ప్రతిపక్షానికి పరిమితమైంది. అయితే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం అనూహ్యంగా తెర మీదకు వచ్చింది. దీంతో ఈ వ్యవహారాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిట్‌కు అప్పగించింది. మరోవైపు ఈ వ్యవహారం వెలుగులోకి రాగానే ఈ ఫోన్ ట్యాపింగ్‌లో కీలకంగా వ్యవహరించిన మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావు యూఎస్ వెళ్లిపోయారు. దీంతో ఆ అంశంలో మిగిలిన అధికారుల ప్రమేయాన్ని సిట్ అధికారులు అరెస్ట్ చేసి విచారించారు. ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే తాము ఈ విధంగా వ్యవహరించామని సిట్ అధికారుల ఎదుట వారు స్పష్టం చేశారు.

దీంతో యూఎస్‌లోని ప్రభాకర్ రావును భారత్‌కు రప్పించే ప్రయత్నం చేశారు. దాంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టు కీలక ఆదేశాలతో ఆయన





హైదరాబాద్ తిరిగి వచ్చి.. సిట్ అధికారుల ముందు విచారణకు హాజరయ్యారు. ఈ సిట్ అధికారుల విచారణలో తొలుత ఆయన ప్రశ్నలను దాట వేసినట్లు సమాచారం. అనంతరం వరుసగా జరిగిన విచారణలో ఆయన నుంచి సిట్ అధికారులు కీలక విషయాలను రాబట్టినట్లు తెలుస్తోంది.

ఫోన్ ట్యాపింగ్ కేసులో వెలుగులోకి కొత్త వాస్తవాలు

హైదరాబాద్

తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సాధారణ ఎన్నికల సమయంలో నవంబర్ 15న పెద్ద ఎత్తున ట్యాపింగ్ జరిగినట్లు పోలీసులు గుర్తించారు. నవంబర్ 15న 600 మంది ఫోన్లను ప్రభాకర్ రావు టీం ట్యాప్ చేసింది. సాధారణ ఎన్నికల సమయంలో ప్రణీత అండ్ టీమ్ పెద్ద ఎత్తున ట్యాపింగ్‌కు పాల్పడినట్లు బయటపడింది. ఒకే రోజు 600 ఫోన్‌లను ప్రభాకర్ రావు ట్యాప్ చేశారు. మావోయిస్టుల పేరు చెప్పి ట్యాపింగ్‌కు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. మావోయిస్టులకు సహకారం అందిస్తున్నారని మావోయిస్టుల సానుభూతిపరుల పేర్లతో ట్యాపింగ్ చేసినట్లు గుర్తించారు. రివ్యూ కమిటీకి మావోయిస్టుల పేర్ల మీద నెంబర్లను ప్రభాకర్ రావు ఇచ్చినట్లు తేలింది.

సాధారణ ఎన్నికల్లో మావోయిస్టులు యాక్టివ్ అయ్యారని కమిటీకి ప్రభాకర్ రావు చెప్పినట్లు సమాచారం. మావోయిస్టుల పేరుతో అధికార, ప్రతిపక్ష, వ్యాపార రంగానికి చెందిన వారితో పాటు జర్నలిస్టుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. ప్రతిపక్ష కాంగ్రెస్ ముఖ్య నాయకులతో పాటు కీలక నాయకుల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయి. రేవంత్ రెడ్డి, ఈటెల రాజేందర్, అరవింద్ , రఘునందన్ రావు ఫోన్‌లను ట్యాప్ చేసినట్లు గుర్తించారు. అప్పటి బీఆర్ఎస్ అధికారపక్ష నాయకులు, ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేశారు. ట్యాపింగ్ కోసం ప్రభాకర్ రావు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. శ్రవణ్ రావు ద్వారా సమాచారం తెప్పించుకొని ప్రణీతరావుకు ప్రభాకర్ రావు ఇచ్చేవారని తేలింది.

ట్యాపింగ్ ద్వారా వచ్చిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు భుజంగరావుకు ప్రణీత్ ఇచ్చారని... భుజంగరావు నేరుగా బీఆర్ఎస్ నేతలకు ఫోన్ చేసి స్థితిగతులను ఎప్పటికప్పుడు వివరించినట్లు పోలీసులు గుర్తించారు. ప్రతిపక్ష నాయకుల వైపు ఎవరైనా వెళ్తుంటే వెంటనే అధికారపక్ష నేతలకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు భుజంగరావు. ప్రతిపక్ష పార్టీలకు ఆర్థిక సాయం చేస్తున్న వారిపై నిఘా పెట్టి పోలీసులతో దాడులు చేయించారు. వ్యాపారవేత్తలపై దాడుల కోసం టాస్క్ ఫోర్స్ ఓఎస్‌డీ రాధా కిషన్ రావును ప్రభాకర్ రావు ఉపయోగించుకున్నట్లు సమాచారం. డబ్బులు ఎవరైనా తీసుకువెళ్తుంటే వెంటనే ట్యాప్ చేసి మరీ అధికారులు పట్టుకున్నట్లు పోలీసులు గుర్తించారు.

# నార్త్ రింగరోడ్డుకు మహర్ధశ

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డు ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సంగతి తెలిసిందే. ఉత్తర, దక్షిణ రెండు భాగాలుగా ప్రస్తుతం ఉన్న ఔటర్ రింగు రోడ్డు నుంచి సుమారు 40 కి.మీ దూరంతో ఈ ప్రాజెక్టుని నిర్మిస్తున్నారు. అయితే ఉత్తర భాగం పనుల టెండర్లపై ప్రస్తుతం ఉత్కంఠ కొనసాగుతోంది. బిడ్లు సమర్పించడానికి జూన్ 18 వరకు మాత్రమే గడువు ఉండగా.. 19న టెండర్లను తెరవాల్సి ఉంటుంది. గతేడాది డిసెంబరు 27న భారత జాతీయ రహదారుల అధికార సంస్థ ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం పనుల కోసం ఐదు ప్యాకేజీలుగా టెండర్లను ఆహ్వానించింది. కానీ ఆరు నెలలుగా ప్రతి నెలా టెండర్ల గడువును పొడిగిస్తూ వస్తోందిఇక ఉత్తర భాగాన్ని ముందుగా నాలుగు వరుసల రహదారిగా నిర్మించాలనుకున్నా.. ఆరు వరుసల రహదారిగా విస్తరించే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. అయితే ఆరు వరుసల విస్తరణకు కేంద్ర మంత్రివర్గం నుండి ఇంకా ఆమోదం లభించలేదు. ఆరు వరుసల రహదారికి మార్చాల్సి వస్తే.. ఎన్‌హెచ్ఏఐ మళ్లీ టెండర్లను పిలవాల్సి ఉంటుంది. ఇందుకోసం ఇప్పటికే ట్రాఫిక్ సర్వేతో పాటు మరోసారి డీపీఆర్‌పై అధ్యయనం చేసింది. రెండు రోజుల్లో బిడ్ల దాఖలు గడువు ముగియనుండటంతో ఎన్‌హెచ్ఏఐ గడువును మళ్లీ పొడిగిస్తుందా? లేక కొత్త ప్యాకేజీలతో ఆరు వరుసల రహదారికి టెండర్లను పిలుస్తుందా? అనే సందిగ్ధత కొనసాగుతోంది.ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం పనులను వేగవంతం చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. ఇవాళ మంత్రులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించనున్నారు. ఇందులో ఆర్ఆర్ఆర్ పనులపై ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది. తెలంగాణ ప్రభుత్వం ఉత్తర భాగంతో పాటు దక్షిణ భాగం పనులను కూడా చేపట్టాలని కేంద్రాన్ని తరచుగా కోరుతోంది. ఒకవేళ కేంద్రం ఆమోదించకపోతే రాష్ట్ర ప్రభుత్వమే ఈ పనులను ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు సమాచారం.హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డు ప్రాజెక్టు విషయానికొస్తే.. మె?త్తం పొడవు సుమారు 340 కిలోమీటర్లు. ఉత్తర భాగం సుమారు 161 కిలోమీటర్లు (సంగారెడ్డి – నర్సాపూర్ – తూప్రాన్ – గజ్వేల్ – ప్రజ్ఞాపూర్ – యాదాద్రి – భువనగిరి – చౌటుప్పల్) వరకు దక్షిణ భాగం పనులు సుమారు 182 కిలోమీటర్లు (చౌటుప్పల్ – శివన్నగూడెం – కందుకూరు – ఆమన్‌గల్ – చేవెళ్ల – శంకర్‌పల్లి – సంగారెడ్డి) వరకు నిర్మించనున్నారు. మొత్తం ప్రాజెక్టుకు సుమారు రూ.17 వేల కోట్ల నుంచి రూ.21 వేల కోట్లు. 2026 నాటికి ఉత్తర భాగం, 2027–2028 నాటికి దక్షిణ భాగం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే హైదరాబాద్ నగరం చుట్టూ కనెక్టివిటీ మెరుగుపడి, ట్రాఫిక్ రద్దీ తగ్గుతుంది. అంతేకాకుండా హైదరాబాద్ చుట్టూ స్థిరాస్థి రంగం పుంజుకుంటుంది.

## జాతీయ స్థాయికి మించి పెరిగిన ఏపీ తలసరి ఆదాయం

-మొదటిపేజీ తరువాయి

స్వయం సమృద్ధి సాధించాలంటే ఏం చేయాలనే అంశంపై డేటా అనలిటిక్స్ చేయాలని సూచించారు. సేవల రంగం అభివృద్ధి జరిగేలా దృష్టి పెడితే ఆర్థిక సుస్థిరతను సాధించగలమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గ్రామస్థాయిలో కూడా కీ–పెర్ఫామెన్స్ ఇండికేటర్లు పెడితే.. క్షేత్రస్థాయిలో పోటీతత్వం పెరుగుతోందని సీఎం చంద్రబాబు చెప్పారు. 15 శాతం వృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు చేయడంతో పాటు.. పనితీరును మెరుగుపరుచుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

**స్వర్ణ ఆంధ్ర విజన్ చర్చ**

స్వర్ణ ఆంధ్ర విజన్ ఏ2047ని పకడ్బందీగా అమలు చేయడం కోసం సీఎం చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారు. నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ అమలు కోసం యంగ్ ప్రొఫెషనల్స్‌ను నియమించాలని సీఎం నిర్ణయించారు. 48 నెలల పాటు పనిచేయడానికి ప్రతి నియోజకవర్గానికి ఒక్కొక్కరి చొప్పున యంగ్ ప్రొఫెషనల్స్‌ని నియమించాలని అధికారులకు సూచించారు. ఏపీవ్యాప్తంగా 175 మంది యంగ్ ప్రొఫెషనల్స్ నియామకానికి అనుమతిస్తూ సీఎం చంద్రబాబు ఆదేశాలిచ్చారు.

**ఏపీలో ఇకపై ప్లాస్టిక్ రహిత నగరాలు: సీఎం చంద్రబాబు**

అలాగే.. సర్క్యులర్ ఎకనామి సమీక్షలో సీఎం చంద్రబాబు అధికారులతో చర్చించారు. ఏపీలో ఇకపై ప్లాస్టిక్ రహిత నగరాలు ఉండాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ ఏడాది అక్టోబర్ 2వ తేదీ లోగా ఏపీలోని విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, రాజమండ్రి, 4 ప్రధాన నగరాలతో పాటు మరో 17 కార్పొరేషన్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ని పూర్తిగా అరికట్టాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈ నగరాల్లో క్లాత్ బ్యాగ్స్ వినియోగం పెంచాలని సూచించారు. అలాగే 87 పట్టణ ప్రాంతాల్లో 157 రెడ్యూస్–రీయూజ్–రీసైకిల్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

## బనకచర్ల వ్యవహారం.. నేడు ఎంపీలతో సమావేశం

-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని, రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ను గౌరవ అతిథులుగా ఆహ్వానించినట్లు చెప్పారు. కాంగ్రెస్‌తోపాటు భాజపా, భారాస, మజ్లిస్ పార్టీలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలకు లేఖలు రాయడంతోపాటు స్వయంగా ఫోన్ చేసిన ఆహ్వానించామని తెలిపారు. “ట్రైబ్యునల్, చట్టాలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం చేపట్టిన గోదావరి–బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వానికి అభ్యంతరాలు తెలిపాం. సీఎం రేవంత్‌రెడ్డి, నేను లేఖలు రాశాం. జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కూడా కలిశాం. ఏపీ ప్రతిపాదిస్తున్న ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రజల నీటి హక్కులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ప్రస్తుతం కేంద్ర జల సంఘం వద్ద ఉన్న గోదావరి–బనకచర్ల ప్రీఫీజిబిలిటీ నివేదికను తిరస్కరించాలని కోరాం. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని తదుపరి కార్యాచరణ తీసుకోవడానికి గురువారం ఎంపీలతో సమావేశమై అందరి అభిప్రాయాలు తీసుకోవాలని నిర్ణయించాం”అని ఉత్తమ్ తెలిపారు.

## త్వరలో రూ.1,800కోట్లతో ఉపాధి హామీ పనులు

-మొదటిపేజీ తరువాయి

అధికారులు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, డైరెక్టర్ సృజన పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఎనిమిదేళ్ల నుంచి నరకం

**హైదరాబాద్ :** నగరంలో ట్రాఫిక్ తగ్గించే చర్యల్లో భాగంగా అంబర్‌పేట ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టారు. 8 ఏండ్లుగా ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు సాగడంతో అంబర్ పేట ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఎట్ట కేలకు ఇటీవలే ఫ్లై ఓవర్ అందుబాటులోకి వచ్చినా? పక్కా ప్రణాళిక కుండా ఏర్పాటు చేసిన ఫ్లై ఓవర్ నిర్మాణంతో స్థానిక ప్రజలు నిత్యం నరకం అనుభవిస్తున్నారు.కనీసం సర్వీసు రోడ్లు వేయకుండానే ఫ్లై ఓవర్‌ను కేంద్ర, రాష్ట్ర మంత్రులు అధికారికంగా ప్రారంభించి చేతులు దులుపేసుకున్నారు. ప్రధానంగా అంబర్ పేట చే నంబరు చౌరస్తా నుంచి గోల్నాక వెళ్లే సర్వీసు రోడ్డు అందుబాటులోకి రాకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారు.అంబర్ పేట ఫ్లై ఓవర్ నిర్మాణానికి మొత్తం రూ.415 కోట్ల ఖర్చు కాగా, అందులో భూ నిర్వాసితుల కోసం జీహెచ్ఎంసీ నిధులు రూ.192 కోట్ల వాటాగా ఉంటే.. దాదాపు రూ.323 కోట్ల నిధులు నేషనల్ హైవే అథారిటీ వెచ్చించింది. 8 ఏండ్లుగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న అంబర్ పేట వాసులకు ఇటీవల ఫ్లై ఓవర్ అందుబాటులోకి వచ్చినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. ఇదిలా ఉంటే అంబర్ పేట చే నంబరు చౌరస్తా నుంచి గోల్నాక చౌరస్తా వరకు ప్రతి నిత్యం వేలాదిగా వాహన దారులు ప్రయాణిస్తుంటారు.ఫ్లై ఓవర్ నిర్మాణంలో భాగంగా ఈ సర్వీసు రోడ్డు కొన్నేండ్లుగా మూసి వేశారు. దీంతో చే నంబరు చౌరస్తా నుంచి జిందా తిలస్మాత్ మీదుగా గోల్నాక చౌరస్తా వరకు దాదాపు కిలో మీటరు చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. దీంతో స్థానికులతో పాటు సర్వీసు రోడ్డు వైపు మీదుగా ఉన్న షాపుల్లో వ్యాపారాలు లేక వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో అసాంఘిక కార్యకలాపాలకు నిలయం

**హైదరాబాద్ :** అసాంఘిక కార్యకలాపాలకు ప్రభుత్వ పాఠశాలలు నిలయాలుగా మారుతున్నాయి. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న జిల్లెలగూడ చల్లా లింగారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శిర్లాయిల్స్‌లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, లెనిన్ నగర్‌లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలలో గంజాయి రాయుళ్లు స్వైర విహారం చేస్తున్నారని ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డ్రగ్స్, గంజాయి సేవించిన మత్తులో ఏం చేస్తున్నారో వారికే తెలియడం లేదు. పాఠశాలలో ఉన్న లైట్లు, ఫ్యాన్లు, స్విచ్ బోర్డులు ధ్వంసం చేస్తున్నట్లు ఉపాధ్యాయుల పేర్కొంటున్నారు. ఇలా ఎందుకు చేస్తున్నారని అడిగేందుకు ప్రయత్నం చేస్తున్న తమపై గంజాయి రాయుళ్లు ఎదురుదాడికి పాల్పడుతున్నారని ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సీసీ కెమెరాలను ధ్వంసం చేయడం, వాటర్ పైప్ లైన్లు, నల్లాలను సైతం ఎత్తుకుపోయినట్లు టీచర్లు పేర్కొంటున్నారు.జిల్లాలగూడ చల్లా లింగారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మూడు లక్షల వరకు నష్టం జరిగినట్లు మండల విద్యాధికారి కృష్ణయ్య పేర్కొన్నారు. గంజాయి రాయుళ్లు చేస్తున్న అరాచకాలపై మీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా టీచర్లకు, విద్యార్థినులకు రక్షణ లేకుండా పోతుందని వాపోయారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శిర్లాహిల్స్ లో ఉన్న ప్రాథమిక పాఠశాలలో సైతం సైతం ఇలాంటి ఘటనలు పునరావృత్తం అవుతున్నట్లు టీచర్లు పేర్కొంటున్నారు. గంజాయి సేవిస్తున్న వారిని పట్టుకొని పోలీసులకు అప్పగించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాలకు రక్షణ లేకపోతే ఇక సుదూర ప్రాంతాలలో ఉన్న పాఠశాలల పరిస్థితి చెప్పనవసరం లేదు. ఉపాధ్యాయులు ఫిర్యాదులు చేస్తున్న పోలీసులు ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. గంజాయి రాయుళ్లు ప్రభుత్వ పాఠశాలలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుంటే పోలీసులు చూసీచూడనట్లు వ్యవహరించడం పట్ల విమర్శలు వెలువెత్తుతున్నాయి.ప్రభుత్వం డ్రగ్స్, గంజాయి నిరోధించడానికి కఠిన చర్యలు తీసుకోవాలని పదేపదే చెప్తున్నప్పటికీ ఎక్కడ కూడా సత్ఫలితాలు వచ్చిన సందర్భాలు కనిపిస్తలేవు. ప్రభుత్వ పాఠశాలలే కాకుండ, చెరువుల సమీపంలోనూ గంజాయి రాయుళ్లు తిష్ట వేస్తున్నారని కాలనీవాసుల నుంచి సైతం పోలీసులకు ఫిర్యాదులు చేస్తున్నారు. ఎవరు ఎన్ని ఫిర్యాదులు చేసినా గంజాయి రాయుళ్లను నియంత్రించడంలో పోలీసులు విఫలం చెందుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఫిర్యాదులకు స్పందించి గంజాయి రాయుళ్లపై చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడంపై పలు అనుమానాలకు తావిస్తున్నట్లు ఫిర్యాదుదారులు పేర్కొంటున్నారు.

## అప్పు చెల్లించలేదని మహిళను చెట్టుకు కట్టేసిన ఘటన పై కుప్పం డీఎస్పీ

### పార్థసారథి మీడియా సమావేశం..



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 17:** కుప్పం మండలం నారాయణపురం గ్రామంలో అప్పు చెల్లించలేదని మహిళను చెట్టుకు కట్టేసిన ఘటన పై కుప్పం డీఎస్పీ పార్థసారథి మీడియా సమావేశం.. మునెప్ప, రాజా, వెంకటమ్మ, జగదీశ్వరి అనే నలుగురు బాధిత మహిళ శిరీషను చెట్టుకుకట్టి, కొట్టారు. వాట్సప్‌లో ఫోటో రాగానే, పోలీస్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకున్నారు. మహిళ పై దాడి చేసిన నలుగురిని అరెస్ట్ చేశాం.నలుగురి పై అటెంప్ట్ టూమర్డర్ కేసునమోదుచేశాం. శిరీష తమ పిల్లలకు తీసి తీసుకో వాలని సోమవారం గ్రామానికి వచ్చింది.శిరీష పై మునెప్ప కుటుంబీకులు దౌర్జ న్యం చేసి, అడ్డుకొనిచెట్టుకు కట్టివేశారు. ఆర్థిక లావా దేవీల వల్లే ఈ ఘటన చోటుచే సుకుంది. రాజకీయాలకు సంబంధం లేదు. కుప్పం సబ్ డివిజన్ పరిధిలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం.. బాధిత మహిళ శిరీష పై దాడి చేసిన నలుగురిని రిమాండ్‌కు తరలిస్తున్నాం.

## కుప్పం మహిళ శిరీషను ఫోన్‌లో పరామర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

### రూ.5 లక్షల ఆర్థిక సాయం ప్రకటన....పిల్లల చదువుకు హామీ

### అన్ని విధాలా అండగా ఉంటానని, ధైర్యంగా ఉండాలని సిఎం భరోసా

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 17 :**



చిత్తూరుజిల్లా,కుప్పం మండలం, నారాయణపురం గ్రామంలో అప్పు తీర్చలేదని చెట్టుకు కట్టేసి అమా నుషంగా వ్యవహరించిన ఘటనలో బాధితురాలు శిరీషతో సిఎం చంద్రబాబు నాయుడు మాట్లా డారు. ఫోన్‌లో మాట్లాడి శిరీషను పరామర్శించి, ఘటన వివరాలు అడిగి తెలుసుకు న్నారు. గతంలో ఎప్పుడైనా వారి నుంచి వేధింపులు ఎదుర య్యాయా అని అడిగారు. పలుసందర్భాల్లో తమను ఇబ్బందిపెట్టారని ఆమె చెప్పారు. ఈ ఘట నలో పిల్లలు, తాను భయపడుతున్నామని ముఖ్య మంత్రికి బాధితురాలు గోడు వెళ్లబోసుకుంది. ఇటు వంటి ఘటన దురదృష్టకరమని, ఇలాంటి వాటిని సహించే ప్రసక్తే లేదని సిఎం స్పష్టం చేశారు. మాన వత్వం లేకుండా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చానని సిఎం అన్నారు. శిరీష పిల్లలు ఏం చదువుతున్నారో అడిగి తెలుసుకున్నారు. వారిని బాగా చదివించాని సూచించారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటానని. .ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. అప్పులబాధ, ఆర్థిక ఇబ్బందులతో బిడ్డలను చదివించు కోవడానికి ఇబ్బంది పడుతున్న శిరీష పరిస్థితిని తెలుసు కున్న ముఖ్యమంత్రి... అప్పటికప్పుడు ఆమెకు రూ.5 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. ముగ్గు రు పిల్లల చదువు బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని శిరీషకు ఫోన్‌లో సిఎం హామీ ఇచ్చారు. ఘటన, తదనంతర పరిణామాలపై తనకు నివేదిక ఇవ్వాలని, బాధిత కుటుం బానికి అందుబాటులో ఉండి అవసరమైన సాయం పూర్తిగా అందేలా చూడాలని సియం అధికారులను ఆదేశించారు.

# చిత్తూరు జిల్లా మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

### తోతాపూరి మామిడి గిట్టుబాటు ధరగా కి.లో రూ.12/- గా ప్రభుత్వం నిర్ణయిచ్చింది

### మామిడి రైతుల సందేహాలు నివృత్తికి హెల్ప్ లైన్ ఏర్పాటు . . 08572-242777, 9491077325 నెంబర్ లకు ఫోన్ చేసి సహాయం పొందవచ్చు

### జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ విద్యాధరి



**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్ జూన్ 17:** చిత్తూరు జిల్లాలో మామిడి రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని, అపోహలను నమ్మి ఆందోళన చెందవద్దని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ జి. విద్యాదరి పేర్కొన్నారు. మంగళ వారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరం లో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ తోతాపూరి మామిడి కాయల కొనుగోలు ప్రక్రియ పై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 98 వేల ఎకరాలలో దాదాపు 5 లక్షల మెట్రిక్ టన్నుల తోతాపురి మామిడి పండిస్తున్నారన్నారని, పంట దిగుబడి క్రమంగా పెరుగుతున్నదన్నారు. జిల్లాలో 35 ప్రాసెసింగ్ యూనిట్ లు ఉండగా అందులో 27 పరిశ్రమలు మాత్రమే మామిడి పండ్ల ప్రాసెసింగ్ చేస్తున్నాయన్నారు. గుజ్జు పరిశ్రమల ద్వారా ప్రతి రోజూ దాదాపు 7 వేల మెట్రిక్ టన్నుల మామిడి ప్రాసెసింగ్ జరుగుతున్నదన్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మామిడి దిగుబడి అధిక మొత్తంలో ఉంటున్నదని, 2023 సం.లో సైతం అధిక దిగుబడి వచ్చిందని, ఆ సమయంలో గుజ్జు పరిశ్రమలు అధిక మొత్తంలో మామిడి పండ్ల ప్రాసెసింగ్ చేయడం జరిగిందని, అందులో దాదాపు 40 వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి ఇంకా పరిశ్రమల వద్ద మిగిలి ఉందని అన్నారు. ఈ కారణంగా ఈ సంవత్సరం గుజ్జు పరిశ్రమల నుండి డిమాండ్ తక్కువగా ఉందని, దీనితో మామిడి ధర తక్కువ పలుకుతున్నదన్నారు. మామిడి రైతులు నష్టపోకూడనే ఉద్దేశంతో తోతాపురి మామిడి కి.లో రూ.12/-గా ధర నిర్ణయిస్తూ జూన్ 6న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసిందని, ఇందులో గుజ్జు పరిశ్రమలు రూ.8/-లు చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ.4/- మద్ధతు ధర ను రైతుల ఖాతాలకు నేరుగా జమ చేస్తుందని తెలిపారు. 38 ర్యాంపులు, 2 మండీల వద్ద అమ్ముకునే రైతులకు కూడా ప్రభుత్వం రూ.4/- మద్ధతు ధర ను అందిస్తుందన్నారు. ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయడానికి జిల్లాలో కార్యాచరణ ప్రణాళికలను రూపొందిం చడం జరిగిందన్నారు. మామిడి కాయల కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించడానికి ప్రతి ప్రాసెసింగ్ యూనిట్, మండీలు, ర్యాంప్ వద్ద హార్టీకల్చర్, అగ్రి కల్చర్ అసిస్టెంట్ మరియు ఒక విఆర్ఓతో కూడిన రెండు బృందాలను ఏర్పాటు చేశామని, ఒక బృందం ఉదయం 8 గం.ల నుండి మ.2 గం.ల వరకు, మరొక బృందం మ. 2 గం. ల నుండి రాత్రి 8 గం. ల వరకు తోతాపురి మామిడి రైతుల వివరాలు, వారి ఆధార్, బ్యాంక్ అకౌంటుల వివరాలు, తదితరాలను సేకరించి పంపుతారని, రైతులకు సబ్సిడీ కొరకు ఈ వివరాలను ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందన్నారు. ప్రతి మండలాలకు మండల స్థాయి ఇంచార్జ్ లను నియమించడం జరిగిందని, ప్రాసెసింగ్ యూనిట్‌లు ఎక్కువగా ఉన్న పూతలపట్టు, తవణంపల్లి, గుడిపాల మండలాలకు జిల్లా స్థాయి అధికారులను ఇంచార్జ్‌లుగా నియమించి పర్యవేక్షించడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియను జిల్లా స్థాయిలో పర్యవేక్షించడం జరుగుతుందని, జిల్లా సచివాలయంలో కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, మూడు షిఫ్ట్ లలో సిబ్బంది పని చేస్తారన్నారు. జిల్లాలోని మామిడి రైతులకు ఎలాంటి సందేహాలు ఉన్నా08572-242777, 9491077325 హెల్ప్ లైన్ కు సంప్రదించాలని కోరారు. మార్కెటింగ్ శాఖ ఏ డి, లీగల్ మెట్రాలజీ మరియు డిటిల ద్వారా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి ర్యాంప్‌లు, మండీల వద్ద మామిడి కొనుగోలు ధరలను పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ప్రాసెసింగ్ యూనిట్లు జూన్ 7 నుండి గుజ్జు తయారీ ప్రారంభించాయని, అప్పటి నుండి రైతులు, కొనుగోలుదారులు, ప్రాసెసింగ్ యూనిట్‌లతో జిల్లా యంత్రాంగం అండగా నిలుస్తున్నద న్నారు. తోతాపూరి మామిడి కొనుగోలుకు సంబంధించి రైతులు ఆందోళనకు గురి కావడం జరుగుతున్నదని, మామిడి ధరను క్రమంగా రూ.6/-కు తగ్గకుండా చూస్తున్నామని, రైతులు గుర్తించాలన్నారు. రైతులు తొందరపడి పక్వానికి పక్వానికి రాని మామిడికాయలు కోసి తీసుకురావడం వల్ల అది పండు మారడానికి ఎక్కువ రోజులు సమయం తీసుకుని ఫలితంగా నాణ్యత తగ్గిపోవడమే కాకుండా ఎక్కువ ప్రాసెసింగ్



చేయడానికి ఉండదు. రైతులు పక్వానికి వచ్చిన కాయలను కోసి ఫ్యాక్టరీలకు తరలించాలి ఫ్యాక్టరీల వద్ద ఆలస్యం అవుతున్నప్పుడు దయచేసి కాయలు కోతలు కొంతమేరకు ఆలస్యం చేయాలి లేనట్లయితే కాయలు కోసి ఫ్యాక్టరీ ముందు రెండు రోజులు మూడు రోజులు నిలపడం వల్ల కాయల నాణ్యత చెడు పోతుంది. పండు బారుతాయి. ఏ వారం ఎంత కాపు వస్తుంది, జూన్ మాసం, జూలై మాసం, ఆగస్టు మొదటి వారం లోపల మామిడికాయలు నాణ్యతగా ఉంటాయని తెలిపారు గత ఎనిమిది రోజుల నుంచి తోతాపూరి మామిడికాయలు 38 వేల టన్నులు ఫ్యాక్టరీలకు సరఫరా చేయడం జరిగింది. ప్రతి రైతు పండించిన చివరి మామిడికాయ వరకు, ఆగస్టు సీజన్ వరకు సబ్సిడీ ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. రైతులు వెంటవెంటనే కాయలు కోసి ఫ్యాక్టరీలకు తరలించడం కాకుండా అందరూ రైతులకు అవకాశం వచ్చేలా సహకరించాలని మామిడి రైతులకు జాయింట్ కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## స్పోర్ట్స్

# ఐసీసీ కీలక నిర్ణయం.. నాలుగు రోజుల టెస్టులకు రెడీ?



ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2027-29 సైకిల్‌లో నాలుగు రోజుల టెస్టు మ్యాచ్‌లను నిర్వహించేందుకు ఐసీసీ సిద్ధమైంది. చిన్న దేశాలకు చెందిన క్రికెట్ జట్లు ఎక్కువ టెస్టులు ఆడటానికి, నిర్వహణ భారాన్ని తగ్గించేందుకు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ది గార్డియన్ తమ రిపోర్ట్‌లో పేర్కొంది. అయితే ఇండియా, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ వంటి ప్రధాన జట్లకు ఆ మినహాయింపు ఇచ్చినట్లు తెలుస్తోంది. గత వారం లార్డ్స్ వేదికగా జరిగిన డబ్ల్యూటీసీ-2025 ఫైనల్ సమయంలో ఈ విషయంపై ఐసీసీ చైర్మెన్ జై షా చర్చలు జరిపినట్లు సమాచారం. తదుపరి డబ్ల్యూటీసీ సైకిల్‌లో నాలుగు రోజుల మ్యాచ్‌ను ప్రవేశపెట్టేందుకు జైషా తన మద్దతు తెలిపినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కాగా 2017లోనే ద్వైపాక్షికంగా నిర్వహించే సిరీస్‌లకు నాలుగు రోజుల టెస్టుకు ఐసీసీ అనుమతి ఇచ్చింది. గత నెలలో ట్రెంట్ బ్రిడ్జ్ వేదికగా ఇంగ్లండ్, జింబాబ్వే మధ్య నాలుగు రోజుల టెస్టు జరిగింది. అంతకుముందు 2019, 2023లో ఐర్లాండ్‌తోనూ నాలుగు రోజుల టెస్టు మ్యాచ్‌లో ఇంగ్లండ్ తలపడింది. ఇక 2025%-%27 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ మంగళవారం(జూన్ 17) నుంచి ప్రారంభమైంది. తొలి మ్యాచ్‌లో గాలే వేదికగా శ్రీలంక, బంగ్లాదేశ్ జట్లు తలపడతు న్నాయి. అయితే ప్రస్తుత సైకిల్‌ను 5 రోజుల ఫార్మాట్‌లోనే ముగించనున్నారు. 2025-27 సైకిల్‌లో మొత్తంగా 27 టెస్టు మ్యాచ్ సిరీస్‌లు జరగనున్నాయి. ఇందులో 17 సిరీస్‌లు రెండేసి మ్యాచ్‌లు చొప్పున జరగనున్నాయి. ఓవరాల్‌గా 9 దేశాల క్రికెట్ జట్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాయి. ప్రస్తుత సైకిల్‌లో ఇంగ్లండ్, భారత్, ఆస్ట్రేలియా జట్లు ఒకదానితో ఒకటి ఐదు టెస్ట్ సిరీస్‌లు ఆడనున్నాయి. భారత్-ఇంగ్లండ్ మధ్య టెస్టు సిరీస్ జూన్ 20 నుంచి ప్రారంభం కానుంది.

## వన్డే బ్యాటింగ్ ర్యాంకులు.. టాప్ ప్లేస్ కొట్టేసిన స్మృతి మంధాన



**దుబాయ్:** భారత మహిళా క్రికెటర్ స్మృతి మందాన వన్డే బ్యాటింగ్ ర్యాంకుల్లో టాప్ ప్లేస్ కొట్టేసింది. తాజాగా రిలీజ్ చేసిన ర్యాంకుల జాబితాలో ఆమె అగ్రస్థానంలో నిలిచింది. 2019 తర్వాత భారత వైస్ కెప్టెన్ మందాన మళ్లీ ర్యాంకుల్లో ప్రథమ స్థానాన్ని ఆక్రమించింది. దక్షిణాఫ్రికా కెప్టెన్ లౌరా వోల్వార్డ్.. ఇటీవల 19 పాయింట్లు కోల్పోయింది. దీంతో స్మృతి టాప్ వన్ నెంబర్ దిశగా దూసుకెళ్లింది. 727 రేటింగ్ పాయింట్లతో స్మృతి మందానా టాప్ ప్లేస్‌లో నిలిచింది. ఇంగ్లండ్ కెప్టెన్ నటాలీ స్కీవర్ బ్రంట్ 719 పాయింట్లతో రెండో ర్యాంక్‌లో ఉంది. వోల్వార్డ్ 719 పాయింట్లతో మూడవ స్థానంలో నిలిచింది. మందాన తర్వాత ర్యాంకు లిస్టులో ఉన్న ఇండియన్ బ్యాటర్లలో జెమీమా రోడ్రిగ్స్, హర్మన్‌ప్రీత్ కౌర్ ఉన్నారు. ఆ ఇద్దరూ 14, 15వ స్థానాల్లో నిలుచున్నారు.

## వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్.. ఆస్ట్రేలియా జట్టులో కీలక మార్పు



వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్‌లో తొలి సిరీస్ ఆడేందుకు ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు సిద్ధమవుతోంది. ఈ నెల ఆఖరిలో మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడేందుకు వెస్టిండీస్ పర్యటనకు ఆసీస్ వెళ్లనుంది. అయితే ఈ టూర్‌కు ముందు కంగారులకు గట్టి ఎదురుదెబ్బ తగలింది. ఈ సిరీస్‌కు ఎంపికైన స్టార్ పేసర్ బ్రెండన్ డగెట్ తుంటి గాయం బారిన పడ్డాడు. దీంతో కరేబియన్ పర్యటనకు డగెట్ దూరమయ్యాడు. ఈ క్రమంలో అతడి స్థానాన్ని బౌలింగ్ ఆల్‌రౌండర్ సీన్ అబాట్‌తో క్రికెట్ ఆస్ట్రేలియా భర్తీ చేసింది. దేశవాళీ క్రికెట్ మెరుగైన ప్రదర్శన కనబరుస్తుండడంతో సెలక్టర్లు అతడికి పిలుపునిచ్చారు. ఆస్ట్రేలియా తరపున 48 వైట్‌బాల్ క్రికెట్ మ్యాచ్‌లు ఆడిన అబాట్.. ఇంకా టెస్టుల్లో అరంగేట్రం చేయలేదు. ఈ పర్యటలో అబాట్ టెస్టుల్లో అడుగుపెట్టే అవకాశముంది. ఇక డబ్ల్యూటీసీ 2025 ఫైనల్లో గాయపడిన స్టీవ్ స్మిత్‌ను జట్టులో క్రికెట్ ఆస్ట్రేలియా కొనసాగించింది. అయితే అతడు జట్టుతో పాటు విండీస్‌కు వెళ్లినప్పటికి.. ఒకట్రెండు మ్యాచ్‌లకు బెంచ్‌కే పరిమితమయ్యే అవకాశముంది. ఎందకుంటే అతడు చేతి వేలి గాయం నుంచి కోలుకోవడానికి ఐదు నుంచి ఆరు వారాల సమయం పట్టనుంది. జూన్ 25 నుంచి ఆసీస్-విండీస్ మధ్య మూడు టెస్టుల సిరీస్ ప్రారంభం కానుంది. కాగా డబ్ల్యూటీసీ 2025 ఫైనల్లో దక్షిణాఫ్రికా చేతిలో ఆసీస్ 5 వికెట్ల తేడాతో ఓటమి పాలైన సంగతి తెలిసిందే.

ఆస్ట్రేలియా టెస్ట్ జట్టు: పాట్ కమ్మిన్స్ (కెప్టెన్), సీన్ అబాట్, స్కాట్ బోలాండ్, అలెక్స్ కారీ, కామెరాన్ గ్రీన్, జోష్ హాజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, ఉస్మాన్ ఖవాజా, సామ్ కాన్‌స్టాస్, మాట్ కుహ్నెమాన్, మార్నస్ లాబుస్చాగ్నే, నాథన్ లియాన్, స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, బ్యూ వెబ్‌స్టర్

వెస్టిండీస్ టెస్ట్ జట్టు: రోస్టన్ చేజ్ (కెప్టెన్), జోమెల్ వారికన్ (వైస్ కెప్టెన్), కెవ్లాన్ ఆండర్సన్, క్రైగ్ బ్రాత్‌వైట్, జాన్ కాంప్‌బెల్, కీసీ కార్టీ, జస్టిన్ గ్రీవ్స్, షాయ్ హెూప్, టెవిన్ ఇమ్లాచ్, అల్జారి జోసెఫ్, షామర్ జోసెఫ్, బ్రాండన్ కింగ్, జోహన్ లేన్, మికైల్ లూయిస్, ఆండర్సన్ ఫిలిప్, జేడెన్ సీల్స్

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh.
Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143